WWW.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

23-2-2025





నర్సింహులగూడెం

## ఎత్తిపోతల పథకానికి మహర్దశ

మంత్రి పొంగులేటి చొరవతో తీరనున్న రైతుల కష్టాలు



### ఏడేళ్ల అంగన్వాడీ సెంటర్

# మాయం

- వాస్తవాల వెనుక వింత రాజకీయాలు!
- టీచర్ బదిలీతో పిల్లల లెక్కలు మాయమయ్యాయా?
- పోషకాహార స్కాంపై ప్రజల్లో ఆగ్రహం!
- గుడ్లు, పాలు, బియ్యం ఎక్కడికి పోయాయి? .
- అంగన్వాడీ లెక్కల మాయపై విచారణ అవసరం!
- ఏడేళ్ల అబద్ధం ఒక్క నెలలో బయటపడేనా?
- స్కాం వెనుక ఉన్నతాధికారుల హస్తం ఉందా?
- అంగన్వాడీ సెంటర్ మూసేయడం వెనుక పెద్ద కుట్ర?
- ప్రభుత్వం స్పందించాల్సిన సమయం!

02



మహా ఎఫెక్ట్

### శ్రీ చైతన్యపై విద్యార్థి సంఘాల

# పోరుబాట

- విద్యార్థుల ఆత్మహత్యలకు నిలయాలుగా మారిన కార్పొరేట్ కళాశాలలు
- శ్రీ చైతన్య అనుమతులు రద్దు చేయాలి
- యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలి

05

# రియల్ ఎస్టేట్‌కు రేవంత్ బూస్ట్

## లక్షల మందికి ఊరట

### ఖమ్మం రియల్ ఎస్టేట్‌లో కొత్త హంగులు




తెలంగాణలో గత ఎనిమిదేళ్లుగా రియల్ ఎస్టేట్ రంగం అనేక సంక్షోభాలను ఎదుర్కొంది. వేలాది మంది వ్యాపారులు, లక్షలాది మంది ప్లాట్ యజమానులు కోర్టుల చుట్టూ తిరుగుతూ, ప్రభుత్వ అనిశ్చిత నిర్ణయాలతో తీవ్రంగా నష్టపోయారు. ఎల్ఆర్ఎస్ పేరిట వసూలు చేసిన వేల కోట్ల రూపాయలు ప్రజలకు ప్రయోజనం కలిగించకుండా, నిర్మాణ రంగాన్ని పూర్తిగా కుంటుపడేలా చేసింది గత ప్రభుత్వం. హైదరాబాద్ తరవాత అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఖమ్మం నగరంలో కూడా ఈ ప్రభావం తీవ్రంగా కనిపించింది.

03

FOLLOW: @ANNTELUGU
23-2-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



ఖమ్మం మామిళ్ళగూడెం 4వ అంగన్వాడీ కేంద్రం ఏడేళ్లుగా చిన్నారులతో కళకళలాడింది!రాష్ట్ర ప్రభుత్వం అందించే పోషకాహారం పిల్లలకు నిరంతరం అందుతోందని రికార్డుల్లో చూపారు!ఒక్కసారిగా టీచర్ బదిలీ అవగానే చిన్నారుల లెక్కలు మాయమయ్యాయట!డిసెంబర్‌లో పిల్లలు లేరని రిపోర్ట్ - జనవరిలో వెంటనే సెంటర్ మూసివేత!ఈ స్కాం వెనుక ఏ రాజకీయ లాబీయో, ఏ అధికారుల కుట్రో అర్థం కాక ప్రజలు ఆశ్చర్యపోతున్నారు!పిల్లల పేరిట రికార్డుల్లో చూపిన పోషకాహారం నిజంగా వారికి అందిందా?లేక పైకి లెక్కలు పెంచి ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశారా?ఇది అంగన్వాడీ లెక్కల మాయా? లేక లోతుగా దాగి ఉన్న స్కాం?ఇంతకాలం లెక్కలు చూపించిన పిల్లలు ఒక్క నెలలో మాయమైతే, నిజమైన కథ ఏమిటి? ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు!

ఖమ్మం-మహా

# ఏడేళ్ల అంగన్వాడీ సెంటర్ మాయం

- వాస్తవాల వెనుక వింత రాజకీయాలు!
- టీచర్ బదిలీతో పిల్లల లెక్కలు మాయమయ్యాయా?
- పోషకాహార స్కాంపై ప్రజల్లో ఆగ్రహం!
- గుడ్లు, పాలు, బియ్యం ఎక్కడికి పోయాయి?
- అంగన్వాడీ లెక్కల మాయపై విచారణ అవసరం!
- ఏడేళ్ల అబద్ధం ఒక్క నెలలో బయటపడేనా?
- స్కాం వెనుక ఉన్నతాధికారుల హస్తం ఉందా?
- అంగన్వాడీ సెంటర్ మూసేయడం వెనుక పెద్ద కుట్ర?
- ప్రభుత్వం స్పందించాల్సిన సమయం!

### ఏడేళ్లపాటు సందడిగా నడిచిన అంగన్వాడీ

మామిళ్ళగూడెం 4వ అంగన్వాడీ సెంటర్ ఏడేళ్లుగా పదుల సంఖ్యలో చిన్నారులతో నడిచింది.అక్కడ చిన్న పిల్లలు, బాలింతలు, గర్భిణీలు రోజూ పోషకాహారం తీసుకున్నట్లు రికార్డులు చెబుతున్నాయి.అయితే, టీచర్ బదిలీ అయ్యాక ఒక్క నెలలోనే అక్కడ పిల్లలు లేరని రిపోర్ట్ ఎలా వచ్చింది?గత ఏళ్లుగా ప్రభుత్వం పంపిన పోషకాహారం నిజంగా అక్కడ పిల్లలకు అందిందా? లేక లెక్కల మాయ జరిగిందా?సెంటర్ రికార్డుల ప్రకారం భోజనం అందుకున్న చిన్నారుల లెక్కలు నిజంగా వాస్తవమా? లేక పైకి పిల్లల లెక్కలు పెంచి, భోజన సరఫరాల్లో స్కాం జరిగిందా?

### పిల్లలు లేరా? లేక పిల్లల లెక్కల్ని పెంచి స్కాం జరిగిందా?

ప్రతి అంగన్వాడీ కేంద్రానికి ప్రభుత్వం పోషకాహారం పంపుతోంది.పిల్లల కోసం పాలు, గుడ్లు, బియ్యం, కందిపప్పు, అయిల్, బాలామృతం లాంటి పదార్థాలు వస్తున్నాయి.ఇవన్నీ ఏడేళ్లుగా ఎంతమంది పిల్లలు తీసుకున్నారని లెక్కలు చూపించారు?ఒక్క నెలలో పిల్లలు మాయమయితే, ఈ ఏళ్లలో పంపిన పోషకాహారం ఎక్కడికి వెళ్లింది?అంగన్వాడీ కేంద్రాల ద్వారా పెద్ద ఎత్తున స్కాం నడుస్తోందా? పిల్లల పేర్లను చూపించి లెక్కలు పెంచి, సరఫరా సరైన వారికి అందలేదా?ఈ వ్యవహారం ప్రభుత్వానికి కళ్ళు తెరిపించేలా ఉండాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు!

### 49వ డివిజన్‌లో అంగన్వాడీ కేంద్రాల్లో వింత లెక్కలు

మామిళ్ళగూడెం 49వ డివిజన్‌లో ఐదు అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి.అందులో నాలుగు సెంటర్లలో పిల్లలు లెక్కల ప్రకారం ఉన్నట్లు రికార్డులు చెబుతున్నాయి.కానీ, స్థానిక ప్రజల మాటల్లో వాస్తవాలు వేరేలా కనిపిస్తున్నాయి! రిపోర్ట్ ప్రకారం పోషకాహారం అందుకున్న పిల్లలు మళ్లీ ఎక్కడికి వెళ్లిపోయారు? ఇంతకాలం సెంటర్ నడిపిన టీచర్ కొత్త సెంటర్‌కి బదిలీ అయిన నెలరోజుల్లోనే పాత సెంటర్‌లో పిల్లలు లేరని చెప్పడం ఏంటీ?ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపి, నిజాలు బయటపెట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు!

## అధ్యయనంతో ప్రపంచ పరిణామాల అంచనా

**కారేపల్లి, మహా:** అధ్యయనంతో సమాజంలో జరుగుతున్న పరిణా మాలను అంచనా వేయగల్గుతామని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు అన్నారు. శనివారం కారేపల్లి మండలం మాధారంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రెడ్ బుక్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా సీపీఐ(ఎం) అఖిల భారత మహాసభలలో చర్చించే రాజకీయ సమీక్ష నివేదికపై చర్చించారు. ఈసందర్భంగా కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ జాతీయ అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాలను ప్రతి కార్యకర్త తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రరాష్ట్రాలలో ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల ఫలితం ప్రజలకు వివరించగలిగేది అధ్యయనం ద్వారానే అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు తుమ్మోజు రామ్మూర్తి, గుర్రం వెంకన్న, పాపినేని నాగేశ్వరరావు, ఎర్రబెల్లి సతీష్, భాగం వెంకటప్పారావు, పాట్లకాయల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్నకు వైద్యం కోసం రూ.2.50లక్షల ఎల్వోసీ అందించిన శ్రీనివాస్ రెడ్డి

**కూసుమంచి, ఫిబ్రవరి 22,మహా:** ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలం, నాయకన్ గూడెం గ్రామానికి చెందిన అస్సిమేకల వెంకన్న అనే లబ్దిదారునికి రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్వోసీ చెక్కును మంత్రి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి శనివారం కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. బాధితుడికి మెరుగైన వైద్యం కోసం సీఎం నిధి నుంచి ఆర్థిక సహాయం రూ.2,50,000 ఎల్వోసీనీ ఇంచార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు భీష్మ చారి, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంచర్ల సుధీర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచర్ల జీవన్ రెడ్డి, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి జైలు



**కారేపల్లి, మహా:** మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి ఒక రోజు జ్కెలు శిక్షణ ఖరారైనట్లు కారేపల్లి ఎన్.రాజారాం తెలిపారు. ఇటీవల కామేపల్లి మండలానికి చెందిన శివకుమార్ మద్యం సేవించి వాహనం నడుపుతుండగా కారేపల్లిలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుకోని కోర్టు ప్రవేశపెట్టగా అతనికి ఒక రోజు జ్కెలు శిక్ష విధించినట్లు తెలిపారు. వాహన చోధకులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని ఎస్సై కోరారు.

## ఉపాధీ హామీ పనులను పరిశీలించినన పీడీ

**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలం ఉపాధీ హామీ పనులను డీఆర్డీఏ పీడీ సన్యాసయ్య శనివారం పరిశీలించారు. గాజులతండా, ఉసిరికాయలపల్లిలో పనులు జరుగుతున్న ప్రాంతాలకు వెళ్ళి పనులను పీడీ తనిఖీ చేసారు. ఈసందర్భంగా పీడీ మాట్లాడుతూ ఉపాధీ పనులను ప్రతి గ్రామంలో ప్రారంభించాలని ఆదేశించారు. గ్రామాలలో ప్రజా అవసర పనులు గుర్తింపు వేగవంతం చేయాలని, పనులకు కూలీల సంఖ్యను పెరిగేలా కార్యదర్శులు చొరవచూపాలన్నారు. ఐకేపీ కార్యాలయంలో సర్ప్ సీసీలతో సమావేశం నిర్వహించారు. లింకేజీ, స్త్రీనిధి ప్రగతిపై సమీక్షించారు. ఈకార్యక్రమంలో ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్, ఏపీవో కోటేశ్వరరావు, ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## 4రోజుల్లోనే అత్తా, కోడలు మృతి





**ఖమ్మం రూరల్ ,ఫిబ్రవరి 22,మహా :** ఖమ్మం రూరల్ మండలం పోలిశెట్టి గూడెం గ్రామపంచాయతీలోని మద్దివారిగూడెంలో నాలుగు రోజుల వ్యవధిలోనే అత్త కోడలు చనిపోవడంతో కుటుంబంలో విషాదం అలుముకుంది. తొలుత అత్త చిక్కుల వెంకటమ్మ (60) క్యాన్సర్ తో బాధపడుతూ గురువారం మృతి చెందింది. ఈమెకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. సరిగ్గా ఆమె మృతి చెందిన నాలుగు రోజులకు తన పెద్ద కుమారుడి భార్య(కోడలు) చిక్కుళ్ళ కృష్ణవేణి(40) మృతి చెందింది. ఈమెకు ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు.వీరిద్దరూ క్యాన్సర్ తో రోజుల వ్యవధిలోనే మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు.

## నీరు సమస్య లేకుండా ప్రణాళికలు సిద్ధం చేయండి

**బోనకల్, ఫిబ్రవరి 22, మహా:** శ్రీశక్తి భవనంలో శనివారం గ్రామ పంచాయతీ కార్యదర్శులకు,ఉపాధి హామీ సిబ్బందికి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో రురావత్ రమాదేవి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నర్సరీల నిర్వహణ,ఈజీఎస్ పనుల నిర్వహణ ప్రాంతాల్లో కూలీలకు వాడ దెబ్బ తగలకుండా తగు సదుపాయములు కల్పించాలని ఆదేశించారు.

మహా పత్రిక
ANN తెలుగు

## హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి




**ఖమ్మం సిటి, ఫిబ్రవరి 22:మహా:** తెలంగాణ ప్రగతిశీల హమాలి అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాలుగో మహాసభలు ఖమ్మం నగరంలో ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభలకు రాష్ట్ర వ్యాప్తంగా 300 మంది ప్రతినిధులు హాజరయ్యారు. మహాసభల సందర్భంగా యూనియన్ నూతన రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సి. వెంకటేష్ రాష్ట్ర అధ్యక్షుడిగా, డి. శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. జక్కుల యాకయ్య, కొయ్యల శ్రీనివాస్ ఉపాధ్యక్షులుగా, ఎన్. శ్రీనివాసులు, బి. సీతారాములు సహాయ కార్యదర్శులుగా, ఎం. నరసింహులు కోశాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. వీరితో పాటు 21 మంది రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్నుకోబడ్డారు. ఈ మహాసభల్లో హమాలీ కార్మికుల భవిష్యత్ పరిస్థితులను గమనించి, వారికి తగిన రక్షణ కల్పించేందుకు అనేక కీలక తీర్మానాలు చేశారు.

## ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు కఠిన చర్యలు




**ఖమ్మం,ఫిబ్రవరి 22, మహా:** ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అధికారులను ఆదేశించారు. కామేపల్లి మండలం లింగాల క్రాస్ రోడ్డు చెక్ పోస్ట్ ను పోలీస్ కమిషనర్ శనివారం సందర్శించి తనిఖీ చేశారు. నిబంధనలు విరుద్ధంగా జరిగే ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ద్వారా నిరంతరం పర్యవేక్షణ ఉంచాలన్నారు. వాగులు, నది పరివాహక ఇసుక తవ్వకాల ప్రాంతాలను గుర్తించి నిఘా పెంచాలని సూచించారు. ఇసుక అక్రమంగా రవాణా చేసినా, నిల్వ ఉంచినా వెంటనే చట్ట ప్రకారం జరిమానాలు విధించడం, కేసులు నమోదు చేయడం, వాహనాలను జప్తు చేయాలన్నారు. అధికారుల సమన్వయంతో ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం నిఘా పెట్టి పూర్తిస్థాయిలో నిర్మూలించాలని సూచించారు. జీరో బిల్లులు, డబుల్ ట్రిప్, అదనపు లోడ్, నకిలీ బిల్లులు, తప్పుడు వాహనంలో రవాణా, తప్పుడు గమ్యం స్థానం, అలాంటి ఉల్లంఘన మరియు అక్రమాలపై కేసులు నమోదు చేయాలని అన్నారు.

## ఖమ్మం చెరువుల ఆక్రమణలను తొలగించాలి



**ఖమ్మం సిటి, ఫిబ్రవరి 22, మహా:** ఖమ్మం నగరంలోని చెరువుల ఆక్రమణలను తక్షణమే తొలగించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, డివిజన్ కార్యదర్శి వై. విక్రమ్ డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో ఖమ్మం ఆర్.డి.ఓ నరసింహారావుకు విన్నపపత్రం సమర్పించారు. ఖమ్మం నగరంలోని లకారం, ధంసలాపురం, ఖనపురం, వెలుగుమట్ల, మల్లెమడుగు చెరువులను అక్రమంగా ఆక్రమించిన సంస్థలు, వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం నేతలు డిమాండ్ చేశారు. ఎఫ్.టీ.ఎల్ బఫర్ జోన్లు నిర్ధారించి, చెరువులను పరిరక్షించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం జి.ఓ 58, 59 లను అడ్డుపెట్టుకుని ప్రభుత్వ భూములను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టిందని, వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యం.ఏ. జబ్బార్, ఎస్.కే. మీరా సాహెబ్, ఖానాపురం హవేలీ కార్యదర్శి దొంగల తిరుపతిరావు, త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీను, రఘునాథపాలెం మండల కార్యదర్శి ఎస్. నవీన్ రెడ్డి, వన్ టౌన్ కార్యదర్శి షేక్ నాగుల్ మీరా, ఇతర నాయకులు పడిగల నాగేశ్వరరావు, కుసుపూడి మధు, తిపర్తి వినోద్, గుమ్మడి భిక్షం తదితరులు పాల్గొన్నారు.

## కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**మధిర రూరల్, ఫిబ్రవరి 22, మహా:** మధిర సర్కిల్ పరిధిలో ఉన్న పోలీసు కుటుంబ సభ్యులందరూ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ట్రైనీ ఐపీఎస్ అధికారి రిత్విక్ సాయి కోరారు. శనివారం మధిర సీఐ కార్యాలయంలో ఖమ్మం కు చెందిన శరత్ మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందికి ఉచితంగా ఏర్పాటుచేసిన కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఐపీఎస్ మాట్లాడుతూ పోలీసులు నిరంతరం ప్రజలకు సేవలందిస్తూ ఆరోగ్యం విషయాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని మధిర సీఐ మధు సర్కిల్ పరిధిలో ఉన్న పోలీస్ కుటుంబ సభ్యులందరికీ ఉచితంగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయటం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ మధు బోనకల్ ఎస్సై మధుబాబు సర్కిల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# రియల్ ఎస్టేట్‌కు రేవంత్ రెడ్డి బూస్ట్

## లక్షల మందికి ఊరట

- ఖమ్మం రియల్ ఎస్టేట్‌లో కొత్త హంగులు
- ప్రభుత్వం నిర్ణయంతో వ్యాపారులు సంబరాలు
- గత ప్రభుత్వం వల్ల రియల్ ఎస్టేట్ కుంటుపాటు
- రేవంత్ రెడ్డి పాలనలో వెలుగులు
- ఎల్‌ఆర్‌ఎస్‌పై చారిత్రాత్మక నిర్ణయం
- పాలాభిషేకాలతో హర్షం

**ఖమ్మం - మహా:** తెలంగాణలో గత ఎనిమిదేళ్లుగా రియల్ ఎస్టేట్ రంగం అనేక సంక్షోభాలను ఎదుర్కొంది. వేలాది మంది వ్యాపారులు, లక్షలాది మంది ప్లాట్ యజమానులు కోర్టుల చుట్టూ తిరుగుతూ, ప్రభుత్వ అనిశ్చిత నిర్ణయాల తో తీవ్రంగా నష్టపోయారు. ఎల్ఆర్ఎస్ పేరిట వసూలు చేసిన వేల కోట్ల రూపా యలు ప్రజలకు ప్రయోజనం కలిగించ కుండా, నిర్మాణ రంగాన్ని పూర్తిగా కుంటుపడేలా చేసింది గత ప్రభుత్వం. హైదరాబాద్ తరవాత అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఖమ్మం నగరంలో కూడా ఈ ప్రభావం తీవ్రంగా కనిపిం చింది. అయితే ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం కొత్త మార్గాన్ని ఎంచుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్మాణ రంగాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. ఎల్ఆర్ఎస్ క్రమ బద్ధీకరణను వేగవం తం చేయడమే కా కుండా, రిజిస్ట్రేషన్ ఫీజుపై 25% రాయితీ ఇవ్వడం ద్వారా లక్షల మందికి ఊరట కలిగించారు. గత ప్రభుత్వంలోని గందరగోళ విధానాల వల్ల కోర్టుల చుట్టూ తిరుగుతున్న ప్రజలకు ఇప్పుడు ప్రభుత్వం నేరుగా అనుమతులు ఇచ్చే విధంగా మార్పులు చేశారు. ఈ నిర్ణయం పట్ల ప్రజలు, వ్యాపారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఖమ్మం, వరంగల్, నల్గొండ, మహబూ బ్‌నగర్, హైదరాబాద్ నగరాల్లో ముఖ్యమ ంత్రి రేవంత్ రెడ్డికి వ్యాపారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మంత్రి పొంగు లేటి శ్రీనివాసరెడ్డి చిత్రపటానికి పలుచోట్ల పాలాభిషేకం చేయడం ఈ నిర్ణయం ఎంత ప్రాధాన్యం కలిగి ఉందో స్పష్టంగా తెలియజేస్తోంది.

### రియల్ ఎస్టేట్‌కు కొత్త వెలుగులు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయంతో తెలంగాణలో రియల్ ఎస్టేట్ రంగానికి కొత్త ఊపొచ్చింది. ముఖ్యంగా ప్లాట్ల రిజిస్ట్రేషన్‌లో 25% రాయితీ ప్రకటించడం, ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణను వేగవంతం చేయడం ద్వారా ఈ రంగం మరింత అభివృద్ధి చెందేలా మారింది. గత ప్రభుత్వ హయాంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న వ్యాపారులు, ఇప్పుడు ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ కొత్త పెట్టుబడులకు సిద్ధమవుతున్నారు.

### వ్యాపారులు.. ప్రజల సంబరాలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం పట్ల రాష్ట్ర వ్యాప్తంగా సంబరాలు జరుగుతున్నాయి. ఖమ్మం రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి వ్యాపారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. గత ఎనిమిదేళ్లుగా ఎదుర్కొన్న సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకంతో, ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీ అరికట్టండి

## అనుమతులు లేకుండానే అడ్మిషన్లు




**ఖమ్మం - మహా:** తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల జీవితాలతో ప్రైవేట్ విద్యాసంస్థలు అతి వేగంగా చెలగాటం ఆడుతున్నాయి. ప్రభుత్వ నియంత్రణ లేకుండా, ఎలాంటి అనుమతులు లేకుండా విద్యార్థులను ముందుగానే చేర్పించి లక్షలాది రూపాయలు వసూలు చేస్తూ, వారి తల్లిదండ్రులను తీవ్ర ఆర్థిక భారం పాలుచేస్తున్నాయి. కార్పొరేట్ విద్యాసంస్థలు అక్రమంగా అడ్మిషన్లు చేపడుతున్నా, విద్యాశాఖ అధికారులు కనీసం స్పందించకపోవడం పట్ల విద్యార్థి సంఘాలు తీవ్రంగా మండిపడుతున్నాయి. ప్రగతిశీల ప్రజాస్వామిక విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) ఖమ్మం నగరంలోని నారాయణ పాఠశాల ఎదుట భారీ నిరసన ప్రదర్శన చేపట్టింది. సంఘం రాష్ట్ర లక్ష్మణ్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల అక్రమాలకు విద్యార్థుల ప్రాణాలు పోతున్నా ప్రభుత్వం కనీసం స్పందించడం లేదని విమర్శించారు.

### విద్యార్థుల ప్రాణాలకు ఎవరు బాధ్యత?

కార్పొరేట్ పాఠశాలల్లో ఒత్తిడి తట్టుకోలేక, తెలంగాణ రాష్ట్రంలో అనేక మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. "ఈ పరిస్థితికి కార్పొరేట్ విద్యాసంస్థలే కారణం. అధిక ఒత్తిడి, అక్రమ అడ్మిషన్లు, భారీ ఫీజులు విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తున్నాయి. దీనిపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలి" అని పి.డి.ఎస్.యూ నాయకులు డిమాండ్ చేశారు.

### అధికారులపై అవినీతి ఆరోపణలు

కార్పొరేట్ విద్యాసంస్థలు పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతున్నాయని, విద్యాశాఖ అధికారులు పెద్ద మొత్తంలో ముడుపులు తీసుకుని వాటిని అడ్డుకోవడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. "విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ విద్యాసంస్థలతో చేతులు కలిపి, వారి అక్రమాలకు సహకరిస్తున్నారు. వేలాది రూపా యల ముడుపులు తీసుకుని, నిబంధనలను పక్కన పెట్టి, విద్యార్థుల భవిష్యత్తును తాకట్టు పెడుతున్నారు.

### అనుమతులు లేకుండా అడ్మిషన్లు

తెలంగాణ రాష్ట్రంలో శ్రీ చైతన్య, నారాయణ వంటి కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వం విధించిన నిబంధనలను పూర్తిగా బేఖాతరు చేసి, ముందస్తుగా అడ్మిషన్లు చేపడుతున్నాయి. విద్యార్థు లను ఎటువంటి గుర్తింపు లేకుండా చేర్పించి, లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నాయి. "ఒకే ఒక్క అనుమతితో మూడు, నాలుగు బ్రాంచ్‌లను నడుపుతున్నారు. అనుమతి తీసుకున్న చోట కాకుండా, మరొకచోట తరగతులు నిర్వహిస్తున్నారు.

## పాఠశాలల్లో రీడింగ్ రూమ్స్ ఏర్పాటు చేయాలి



**ఖమ్మం, ఫిబ్రవరి -22:మహా:** ప్రతి మండలంలో రెండు పాఠశాలల్లో రీడింగ్ రూమ్ లు ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఛాంబర్ లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ విద్యార్థులకు పుస్తక పఠనం పై ఆసక్తి కలిగేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రతి మండలంలో రెండు పాఠశాలలను ఎంపిక చేసి, రీడింగ్ రూమ్ ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. గ్రంథాలయ సంస్థకు రావాల్సిన సెస్ వసూలుపై దృష్టి పెట్టాలన్నారు.గ్రంథాలయాల మరమ్మత్తులు, అభివృద్ధి పై దృష్టి పెట్టాలన్నారు. నిధుల లేమి కారణంగా నిలిచిన పనులను అందుబాటులో ఉన్న నిధులతో పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, జిల్లా గ్రంథాలయ సంస్థ ఇంచార్జ్ కార్యదర్శి అర్జున్, అధికారులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాన్ని పరిశీలన



**కామేపల్లి ఫిబ్రవరి 22( మహా ):** నెల 27 న ఖమ్మం వరంగల్ నల్గొండ జిల్లా టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా శనివారం కామేపల్లి మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాన్ని ఈడి కె నవీన్ కుమార్ ఏర్పాట్లు పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ జరగబోవు ఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా అందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు పోలింగ్ కేంద్రం చుట్టూ పోలీసు బందో బస్తు నిర్వహిస్తామని ఓటర్లు మాత్రమే ఈ ప్రాంతంలో కనపడేలా చూస్తామని అన్నారు అనంతరం ప్రభుత్వపాఠశాలలో విద్యార్థులతో మధ్యాహ్న భోజనం చేశారు మేనులో నాణ్యత ఉండాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ సుధాకర్ ఎంపీ ఓ ప్రభాకర్ సిబ్బంది మోసం రవి తదితరులు పాల్గొన్నారు





## పోరాడితే విజయం మీదే

**ఖమ్మం, ఫిబ్రవరి -22:మహా:** ఓటమి అంచు వరకు వెళ్లి కూడా పట్టుదలతో ప్రయత్నిస్తే చివరికి విజయం సాధించవచ్చనే స్ఫూర్తి మనకు టెన్నిస్ క్రీడా ఇస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో ఖమ్మం జిల్లా టెన్నిస్ అసోసియేషన్ (కే.డి.టి.ఏ.) అధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆల్ ఇండియా ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ ను శనివారం జిల్లా కలెక్టర్ టాస్ వేసి ప్రారంభించారు.సర్దార్ పటేల్ స్టేడియం చుట్టూ తిరిగి కలెక్టర్ సౌకర్యాలను, టెన్నిస్ కోర్టులను పరిశీలించారు. టోర్నమెంట్ నిర్వాహకులతో మాట్లాడి ఏర్పాట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని వారితో కలిసి కలెక్టర్ ట్రయల్ మ్యాచ్ ఆడి తనకు క్రీడల పట్ల ఉన్న మక్కువను ప్రదర్శించి ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, ఏసీపీ కుమారస్వామి, ట్రాఫిక్ సిఐ సాంబశివరావు, టెన్నిస్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు చల్లపల్లి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి డా. అనిల్ కాసినేని, ట్రెజరర్ కాంపాటి సత్యనారాయణ, చీఫ్ రిఫరీ ప్రవీణ్ నాయక్, కాళ్ల పాపారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేష్, కాళ్ల సూర్య పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో కవి సమ్మేళనం



**మహా భద్రాచలం:** అంతర్ జాతీయ మాతృ భాష దినోత్సవం సందర్భంగా తెలంగాణ సాహితీ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక గ్రంథాలయం నందు కవి సమ్మేళనం నిర్వహించారు . స్థానిక కవులు మాతృ భాష విశి ష్టత తెలుగు గొప్పదనం తెలుగు రచనలు గురించి ప్రసంగించారు. కార్యక్రమానికి సభాధ్యక్షులు గా నాగ లక్ష్మీ, ముఖ్య అతిథులుగా హరిత మిత్ర లయన్ డాక్టర్ గోళ్ల భూపతి రావు, ప్రముఖ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్ , జెట్టి లలిత పాల్గొని మాట్లాడుతూ, తెలుగు రచనలు, గిడుగు రామ మూర్తి సేవలు, తెలుగు తీయదనం గురించి ప్రసంగించారు ఈ సందర్భంగా కవుల కవితలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం లో గ్రంథాలయ పాలకులు జానీ , విజయ గోపాల్, రాళ్ళబండి రాజు, నాగేంద్ర ప్రసాద్, ఉమ, సోమశేఖర్, రామరాజు , వైదుల వేంకటేశ్వర్లు, కోటేశ్, రావు , జె. మూర్తి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నక్సల్స్ కీలక సమాచారం లీక్



**మహా భద్రాచలం:** చతిస్గడ్ లో నక్సల్స్ కీలక సమాచారం భద్రతా బలగాలకు చిక్కింది. సుక్మా అడవులలో కూంబింగ్ నిర్వహిస్తున్న 203 కోబ్రా, 131 సి ఆర్ పి ఎఫ్ జవాన్లకు భారీ డంప్ లభ్యం అయింది. అయితే ఈసారి ఆయుధాలతో పాటు మావోయిస్టు పార్టీ కీలక సమాచారం కలిగిన 15 డైరీలు డంపులో దొరికాయి. గుర్రాజ్ గుడాం, పెడచంద మధ్యగల అటవీ ప్రాంతంలో , చింతవాగుకు సమీపంలో నక్సల్స్ డంప్ ను భద్రతా బలగాలు కనుగొన్నారు. ఈ డంపులో అత్యధిక సామర్థ్యం కలిగిన టెలిస్కోప్లు, స్వదేశీ ఆయుధాలు, మెడిసిన్స్, విప్లవ సాహిత్యం తో పాటు మావోయిస్టులు తమ ప్రణాళికలను నిక్షిప్తం చేసిన అత్యంత కీలకమైన డైరీలు లభించాయి. ఆ డైరీలలో మావోయిస్టులు రాసుకున్న ప్రణాళికలు చూసి భద్రతా బలగాలు అవాక్కయ్యారు. ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా ఎలా పోరాటం చేయాలి..?, భద్రతా బలగాలను మట్టు పెట్టడానికి తమ వద్ద ఉన్న ఆయుధాలను ఎలా ఉపయోగించాలి..?, మావోయిస్టు పార్టీలోకి కొత్తగా రిక్రూట్మెంట్ ఏ విధంగా చేపట్టాలి..?, మావోయిస్టు పార్టీకి ద్రోహం చేస్తున్న వారి గురించి ఆ డైరీలలో పూర్తి వివరాలు ఉన్నట్లు తెలిసింది. ఈ డైరీలు ఆధారంగా భద్రత బలగాలు తమ ఆపరేషన్ దిశను మార్చుకునే అవకాశం ఉంది. మావోయిస్టు పార్టీకి సంబంధించిన అత్యంత కీలక డైరీలు పోలీసుల చేతికి చిక్కడంతో మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బ అని చెప్పాలి.

FOLLOW: @ANNTELUGU
23-2-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

## పోలింగ్ కేంద్రాన్ని పరిశీలన




**కామేపల్లి ఫిబ్రవరి 22( మహా )** ఈనెల 27 న ఖమ్మం వరంగల్ నల్గొండ జిల్లా టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా శనివారం కామేపల్లి మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాన్ని ఈడి కె నవీన్ కుమార్ ఏర్పాట్లు పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ జరగబోవు ఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా అందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు పోలింగ్ కేంద్రం చుట్టూ పోలీసు బందో బస్తు నిర్వహిస్తామని ఓటర్లు మాత్రమే ఈ ప్రాంతంలో కనపడేలా చూస్తామని అన్నారు అనంతరం ప్రభుత్వపాఠశాలలో విద్యార్థులతో మధ్యాహ్న భోజనం చేశారు మేనులో నాణ్యత ఉండాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ సుధాకర్ ఎంపీ ఓ ప్రభాకర్ సిబ్బంది మోసం రవి తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు భోజనం ప్లేట్లు వితరణ



**మధిర ఫిబ్రవరి 22 మహా:** మండల పరిధిలోని నక్కలగరువు గ్రామంలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన కార్యక్రమానికి ప్లేట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు గ్రామంలో ప్రాథమిక పాఠశాలకు సంధ్య మోటార్స్ అధినేత లక్కిరెడ్డి సుధాకర్ రెడ్డి శనివారం మధ్యాహ్న భోజన ప్లేట్లను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులకు ప్లేట్లను వితరణ చేశారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గ్రామ పెద్దలు యరదేశి మల్లికార్జున్ మాట్లాడుతూ ప్లేట్లు లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులను గమనించి సంధ్యా మోటార్స్ వారి ద్వారా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గతంలో కూడా గ్రామంలో నెలకొన్న సమస్యలు వారి దృష్టికి తీసుకువెళ్లగా మంచి మనస్సుతో వారు సహకారం అందించారని ఆయన గుర్తుచేశారు ఈ సందర్భంగా వారికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండపినేని లక్ష్మీనారాయణ హెల్త్ డిపార్ట్మెంట్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగార్జున రావు , ఉపాధ్యాయులు వి వి కృష్ణా రెడ్డి పాల్గొన్నారు.

## సురేష్ ను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 22 మహా:** మండలం లోని మోటాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఏలూరి సురేష్ ఇటీవల అనారోగ్యంతో భాధపడుతున్నారు. ఆయన ను శనివారం పలువురు పరామర్శించారు. ఆరోగ్య యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన ' పరామర్శించిన వారిలో కాంగ్రెస్ జిల్లా నాయకులు నెల్లూరి భద్రయ్య, మోటాపురం సొసైటీ మాజీ డైరెక్టర్ కాంగ్రెస్ పాలేరు డివిజన్ నాయకులు రావెళ్ల కృష్ణారావు, బెల్లం శ్రీనివాసరావు, చావా కృష్ణమూర్తి, బెల్లం కృష్ణమూర్తి, చావా కోటయ్య, భూక్యా లక్ష్మణ్, గుగులోత్ చంటి, సాహిత్, చావా పుల్లయ్య, నంబూరి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 10 లోపు పనులు పూర్తి చేయాలి

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 22 మహా:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పధకం పనులు మార్చి 10 కల్లా పూర్తి చేయాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండలం లోని కట్టుకాచారాం, అప్పలనరసింహాపురం గ్రామాలలో శనివారం పర్యటించారు. తొలుత ఈజీఎస్ ద్వారా చేపట్టిన పనులను పరిశీలించారు. అనంతరం నర్సరీలను సందర్శించారు. సిబ్బందికి పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...పశువుల షెడ్ల నిర్మాణాలను శరవేగంగా పూర్తి చేయాలని సూచించారు. నర్సరీలలో మొక్కలను సంరక్షించేందుకు తగిన జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకం పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయన . వెంట ఈజీఎస్ సిబ్బంది. పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.




శ్రీ చైతన్య అనుమతులు రద్దు చేయాలి

యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలి

నిరసనకారులను అక్రమంగా అరెస్టు చేయడం దారుణం

తక్షణమే విద్యాశాఖ మంత్రి నియామకం చేయాలి పిడిఎస్యు హెచ్చరిక

మహా... ఎఫెక్ట్

# శ్రీచైతన్యపై విద్యార్థి సంఘాల పోరుబాట

### విద్యార్థుల ఆత్మహత్యలకు నిలయాలుగా మారిన కార్పొరేట్ కళాశాలలు

**ఖమ్మం సిటీ, ఫిబ్రవరి 22, మహా:** పిడిఎస్యు తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఖమ్మం జిల్లాలో శ్రీ చైతన్య కళాశాల ఎదుట పిడిఎస్యు నాయకులు నిరసన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆత్మహత్యలకు కారకులైన శ్రీ చైతన్య యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని, కార్పొరేట్ విద్యాసంస్థల అనుమతులను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.

**నిరసనకారుల అరెస్టు - పోలీసుల తీరుపై తీవ్ర విమర్శలు**

ఖమ్మం జిల్లా పిడిఎస్యు నాయకులు నిర్వహించిన నిరసన ర్యాలీలో పాల్గొన్న విద్యార్థి సంఘ నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి, టూ టౌన్ పోలీస్ స్టేషన్కు తరలించడం దారుణమని నాయకులు మండిపడ్డారు. విద్యార్థుల హక్కులను హరించేందుకు ప్రయత్నిస్తే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా నాయకులు సాగర్, సంపత్, రవికుమార్, గాంధీ, ఉదయ్, నవీన్ పాల్గొన్నారు.

**కార్పొరేట్ కళాశాలల వేధింపులు.. విద్యార్థులపై తీవ్ర ఒత్తిళ్లు**

శ్రీ చైతన్య, నారాయణ వంటి కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థులను గంటల కొద్దీ ఒత్తిడికి గురిచేస్తున్నాయని, ఫీజుల పేరుతో లక్షల్లో వసూలు చేస్తూ భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని పిడిఎస్యు నేతలు ఆరోపించారు. విద్యార్థుల ఆత్మహత్యలకు ఈ విద్యాసంస్థలే నేరుగా బాధ్యులని పేర్కొన్నారు.





**కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై ఆగ్రహం**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని, శ్రీ చైతన్య , నారాయణ వంటి సంస్థల అనుమతులను రద్దు చేయాలని, లేనిపక్షంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని పిడిఎస్యు నాయకులు హెచ్చరించారు. తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలని, లేకపోతే ప్రభుత్వ వ్యతిరేక పోరాటాన్ని మరింత పెంచుతామని వారు స్పష్టం చేశారు

మహా పత్రిక
ANN తెలుగు

# న్యాయం కోసం దళిత కుటుంబం ఎదురుచూపు

## ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యంపై తగరం నాగయ్య వారసుల ఆవేదన



**అశ్వారావుపేట, ఫిబ్రవరి 22, మహా:** అశ్వారావుపేటలో ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యంగా తమ పట్టా భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారంటూ పేరాయిగూడెం గ్రామానికి చెందిన తగరం నాగయ్య కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అశ్వారావుపేట రింగ్ రోడ్డుకు ఆనుకుని ఉన్న 1167 సర్వే నెంబర్ భూమి తమ తాత ముత్తాతల నుంచీ వారసత్వంగా వచ్చినదని, కోర్టు ఆదేశాలు, అన్ని హక్కులు తమవైపే ఉన్నప్పటికీ, అటవీ శాఖ అధికారులు అక్రమంగా దౌర్జన్యానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. 1167 సర్వే నెంబర్ భూమిలో విలేకరులతో మాట్లాడిన తగరం నాగయ్య కుటుంబ సభ్యులు, ఇటీవలే సుమారు 200 మంది ఫారెస్ట్ అధికారులు తమ భూమిలోకి అక్రమంగా ప్రవేశించి ఇనుప కంచెలు, గిన్నెలు, తడికలు, వ్యాపార సముదాయంలోని వస్తువులను బలవం తంగా తీసుకెళ్లి ఫారెస్ట్ కార్యాలయంలో ఉంచారని తెలిపారు. తమ దగ్గర కోర్టు ఆదేశాలు, రిజిస్ట్రేషన్ పత్రాలు ఉన్నప్పటికీ, వాటిని లెక్కచేయకుండా అటవీ శాఖ అధికారులు తమను వేధిస్తున్నారని వాపోయారు. హైకోర్టు స్టేటస్ కో ఉత్తర్వులు కూడా ఉన్నా, అవేవి పట్టించుకోకుండా ఫారెస్ట్ అధికారులు తమ భూమిని ఆక్రమించేందుకు కుట్ర చేస్తున్నారని నాగయ్య కుటుంబ సభ్యులు ఆరోపించారు. రోడ్డు విస్తరణ పనుల కారణంగా ఫారెస్ట్ చెక్ పోస్ట్ కూలిన తర్వాత తమ భూమిపై అక్రమంగా హక్కు చెప్పేందుకు ప్రయత్నిస్తున్నారని, కానీ ఎటువంటి అధికారిక పత్రాలు వారు చూపించడం లేదని తెలిపారు. తగరం నాగయ్య నుంచి కొంత భూమిని కొనుగోలు చేసి, రిజిస్ట్రేషన్ కూడా చేయించు కున్నప్పటికీ, కోర్టు ఉత్తర్వులు లెక్కచేయకుండా అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత కుటుంబం కావడం వల్లే తమ భూమిని బలవంతంగా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తు న్నారని, తగరం నాగయ్య కుటుంబ సభ్యులు స్పష్టం చేశారు. మాకు ఈ భూమి తప్ప మరో ఆధారం లేదు. మా హక్కులను కాపాడుకునేందుకు ఎంతటి పోరాటమైనా చేస్తాం. మా భూమిని దుర్బలంగా భావించి అక్రమంగా ఆక్రమించేందుకు చూస్తున్న అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం కల్పించాలి అని తగరం నాగయ్య కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. అధికారులు తమపై దౌర్జన్యంగా వ్యవహరించడాన్ని అరికట్టాలని, అక్రమంగా తరలించిన తమ సామాన్లను వెంటనే తిరిగి అప్పగించాలని కోరారు. ప్రభుత్వం ఈ విషయంపై స్పందించి, తమకు న్యాయం చేయాలని తగరం నాగయ్య కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు.




# ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 22 మహా :** ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సిబ్బందికి సూచించారు. శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ఫిబ్రవరి 27న జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పిఓ, ఏపీఓలకు రెండో విడత శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ తరగతుల్లో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సిబ్బందికి పోలింగ్ పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎన్నికల ముందు రోజే సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేరుకొని అక్కడ తమకి కేటాయించిన పోలింగ్ కేంద్రానికి సంబంధించిన ఓటర్ల జాబితా, బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులు, ఎలక్షన్ సామాగ్రి అన్ని పరిశీలించుకోవాలని అన్నారు. ఫిబ్రవరి 26వ తేదీన ఉదయం కొత్తగూడెంలోని శ్రీరామచంద్ర ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఉంటుందని, ఆరోజు అందరూ విధిగా సమయపాలన పాటించి మీకు సంబంధించినటువంటి పోలింగ్ సామాగ్రిని తీసుకొని కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు వెళ్లవలసిందిగా ఆదేశించారు. ఫిబ్రవరి 27 ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ ఉంటుందని ఆయన తెలిపారు. పోలింగ్ రోజున ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతాన్ని తెలియజేయడం, క్రాస్ చెక్ చేసుకోవటం, నాలుగు గంటలకు ఆఖరి ఓటర్ ఓటు వేసిన తర్వాత బాక్సులు అన్నీ సీల్ చేసి నేరుగా నల్గొండ కలెక్టరేట్ కు అందజేయాలని తెలిపారు. పోలింగ్ అధికారులు అందరూ బాధ్యతగా ఎన్నికల విధులను ప్రశాంతమైన వాతావరణంలో రహస్య ఓటింగ్ పద్ధతిలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికలను నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సూపర్డెంట్ లు దార ప్రసాద్, రంగ ప్రసాద్, జిల్లా ఎన్నికల మాస్టర్ ట్రైనీ పూసపాటి సాయి కృష్ణ, కిరణ్ కుమార్, అశోక్ మరియు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ మాసంలో ఇబ్బందులు రావద్దు

**మా**ర్చి రెండవ తేదీ నుండి ప్రారంభమయ్యే రంజాన్ మాసం కు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రంజాన్ మాసంలో చేయవలసిన ఏర్పాట్లపై శనివారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధ్యక్షతన వివిధ శాఖల అధికారులు మరియు ముస్లిం మత పెద్దలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మసీదుల వద్ద పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, మసీదుల ఆవరణలో పిచ్చి మొక్కలు, చెత్త ఎప్పటికప్పుడు పరిశుభ్రం చెయ్యాలని, మంచినీటి సరఫరా లో భాగంగా బావులు, ట్యాంకులు శుభ్రం చేసి బ్లీచింగ్ చెల్లించాలని పంచాయతీ అధికారులు ఆదేశించారు. రంజాన్ మాసం సందర్భంగా ప్రజలకు వస్తువులు కొనుగోలు చేయటానికి ఇబ్బందులు కలగకుండా ఎక్కువ సమయం దుకాణాలు తెరిచి ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖ అధికారిని ఆదేశించారు. ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలందరూ ఆనందంగా రంజాన్ పండుగను జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి,వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ సుజాత, పోలీస్ శాఖ అధికారులు, కార్మిక శాఖ అధికారి, ఆర్ ఎం బి ఈఈ వెంకటేశ్వర్లు మరియు విద్యుత్ శాఖ అధికారులు, ముస్లిం మత పెద్దలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నీటిని పొదుపుగా వాడుకోవాలి



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 22 మహా:** యాసంగి పంటలకు నీటిని వృధా చేయకుండా... పొదుపుగా వాడుకోవాలని కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు బీ.సరిత సూచించారు. మండలం లోని రాజేశ్వరపురం, నేలకొండపల్లి, సింగారెడ్డిపాలెం తదితర గ్రామాలలో శనివారం పర్యటించారు. తొలుత సాగర్ కెనాల్ వాటర్ సరఫరా ను పరిశీలించారు. అక్కడ రైతులతో మాట్లాడారు...నీటి సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిశీలించారు. రికార్డులను తనీఖీ చేశారు. అనంతరం నేలకొండపల్లి ఫెర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్ దుకాణం ను తనీఖీ చేశారు. ఎరువులు విక్రయాల పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎరువుల విక్రయాల లెక్కలు ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం.రాధ, రాజేశ్వరపురం సొసైటీ సీఈవో వీరబాబు, ఫెర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్ అసోసియేషన్ నాయకులు గెల్లా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసిఎస్ క్రికెట్ బృందానికి ఏంపికైన తిలక్



**కారేపల్లి, మహా:** ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ క్రికెట్ టీంకు ఖమ్మం జిల్లా, సింగరేణి మండలం సూర్య తండ గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి భూక్యా తిలక్ కిషోర్ ఎంపికయ్యారు. ఇటీవల కాలంలో ఉద్యోగుల సంఘం క్రికెట్లో తిలక్ కిషోర్ మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో అత్యున్నత ప్రతిభ కనబరిచారు. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ విభాగాలలో తనదైన శైలిలో నిరంతరం జట్టుకి అండగా నిలిచి గెలుపులో కీలకపాత్ర పోషించారు. ఈ క్రమంలో రాష్ట్ర ఎంప్లాయిస్ సంఘం ఢిల్లీలో జరగబోయే ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ క్రికెట్ టీంకు ఎంపిక చేశారు. కాగా ఖమ్మం జిల్లా నుంచి ఏఐసిఎస్ టీంకు ఎంపికైన మొట్టమొదటి వ్యక్తిగా తిలక్ కిషోర్ చరిత్ర సృష్టించారు. మార్చి 14 నుండి 26 వరకు ఢిల్లీలో జరగబోయే పోటీలలో తిలక్ కిషోర్ పాల్గొననున్నారు. దీంతోపాటుగా క్రీడలలో సైతం ఉన్నత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో ఎంపిక కావడం పట్ల సహచర ఉద్యోగస్తులు, ఉన్నతాధికారులు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

## మాజీ ఎంపీపీ హరిప్రసాద్‌కు సతి వియోగం



**ముదిగొండ ఫిబ్రవరి 22 మహా :** మండలపరిధిలో మేడేపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సామినేని హరిప్రసాద్, సతీమణి సామినేని నాగమణి(64) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర రావు, జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బండి రమేష్,బండి పద్మ,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్సీ తాత మధు,జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు,సత్తుపల్లి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి,భర్త సామినేని హరిప్రసాద్ తో వారు మాట్లాడి నాగమణి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని ఆయనను ఓదార్చారు.ఆమె మృతికి సంతాపాన్ని వ్యక్తం చేస్తూ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని వారు తెలిపారు.

## అకాల వర్షానికి తడిసిన మిర్చి.. ఆవేదనలో రైతులు



**అశ్వారావుపేట, ఫిబ్రవరి 22, మహా:** అకాల వర్షం మిర్చి రైతులను కంటతడి పెట్టించింది. అశ్వారావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా పలు చోట్ల కురిసిన వర్షం రైతు పాలిట శాపంగా మారింది. నియోజకవర్గ వ్యాప్తంగా విస్తరించి ఉన్న మిర్చి రైతుల కల్లాల్లో ఆరబెట్టిన పంట ఒక్కసారిగా కురిసిన వర్షానికి తడిసి పోయింది. పగలు ఎండ వేసి, సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం మారిపోవడంతో రైతులు గుండెల్లో గుబులు పెట్టుకున్నారు. ఉరుములు, మెరుపులతో వర్షం మొదలయ్యేటప్పటికే పంట కాపాడుకునే అవకాశం లేకుండా పోయింది. వర్షానికి తడిసిన మిర్చి నాణ్యత తగ్గిపోయి మార్కెట్ ధర పడిపోతుందనే ఆందోళన రైతుల్లో వ్యక్తమవుతోంది. ఈ ప్రమాదాన్ని ప్రభుత్వం పరిగణలోకి తీసుకుని, నష్టపోయిన రైతులకు తక్షణ సాయం అందించాలని కోరుతున్నారు.

# ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు

## సేవాలాల్ మహారాజ్ బోధనలు బంజారా సమాజానికి మార్గదర్శకం: ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**వైరా, ఫిబ్రవరి 22,మహా:** వైరా మున్సిపాలిటీ 20వ వార్డు నందు సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు విశేషమైన భక్తిపారవశ్యంతో, ఉత్సాహభరితంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బంజారా జాతి గౌరవనీయ నాయకుడు, ప్రజల ప్రియతమ నేత, ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ హాజరై వేడుకలకు మరింత వైభవాన్ని తెచ్చారు. జయంతి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌కు బంజారా నాయకులు, కాంగ్రెస్ పార్టీ నేతలు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేకంగా తండాలో ఉన్న బొడ్డురాయి వద్ద ఊరేగింపుగా వెళ్లి, అక్కడ కొబ్బరికాయ కొట్టి భక్తిశ్రద్ధలతో సేవాలాల్ మహారాజ్‌ను స్మరించుకున్నారు. అనంతరం ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, భోగ్ బండార్ కార్యక్రమంలో పాల్గొన్నారు. బంజారా ఐక్యత కోసం సేవాలాల్ మార్గంలో నడవాలి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, "సేవాలాల్ మహారాజ్ బోధనలు మనం పాటిస్తే బంజారా సమాజం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంది. బంజారాల ఐక్యతే మన బలమైన ఆయుధం. అందరూ కలిసికట్టుగా ఉండి, సేవాలాల్ ఆశయాలను నెరవేర్చే విధంగా పనిచేయాలి" అని పిలుపునిచ్చాడు. జయంతి వేడుకల్లో వివిధ హెూదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బంజారా నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



### సేవాలాల్ మహారాజ్ బోధనలు - సమాజానికి వెలుగురేఖ

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ, "బంజారాల ఆరాధ్య దైవం, దేశం గర్వించదగ్గ మహనీయుడు, మన సమాజాన్ని సన్మార్గంలో నడిపించిన గొప్ప ఆధ్యాత్మిక గురువు సంత్ సేవాలాల్ మహారాజ్. వారి బోధనలు బంజారాల మనుగడకు మార్గదర్శకంగా నిలిచాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ ఉత్సవాలను ప్రతి గ్రామంలో నిర్వహించాలని తీసుకున్న నిర్ణయం అభినందనీయమైనది" అని అన్నారు.

## ప్రధానోపాధ్యాయుడుకు ఘన సన్మానం



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 22 మహా:** మండలం లోని వివిధ పాఠశాలలో 27 ఏళ్ల గా ఉపాధ్యాయుడు గా, ప్రధానోపాధ్యాయుడు గా పని చేసి బదిలీ పై వెంకటగిరి వెళ్లిన పెద్ది జగన్నాథం ను ఘనంగా సన్మానించారు. శనివారం జరిగిన సన్మాన సభకార్యక్రమంలో పలువురు ప్రసంగించారు. మండల విద్యాశాఖ కు పేరు ప్రతిష్టలు తీసుకొచ్చే విధంగా పని చేశారని ప్రసంశించారు. క్లాంపెక్స్ అసిస్టెంట్ సెక్రటరీగా, మండల రిసోర్స్ సభ్యుడు గా, అసెంబ్లీ, పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికలలో టీవోటీ గా పని చేసి ప్రతిభచూపారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు రత్నకుమారి, వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు టి.గోవిందరావు, సురుష్, బీ.శ్రీనివాస్, కోటేశ్వరరావు, భవాని, కరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయానికి వితరణలు



**కారేపల్లి, మహా:** మండల కేంద్రమైన కారేపల్లిలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో మార్చి రెండవ తేదీన శ్రీ గోవింద మాంబ సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహాలతో పాటు ధ్వజస్తంభ ప్రతిష్టా కార్యక్రమాల నిర్వహణ కొరకు పలువురు వితరణ చేసినట్లు దేవాలయ కమిటీ ముఖ్య నిర్వాహకులు తుమ్మోజు రామ్మూర్తి , వేములూరి కోటాచారి తెలిపారు.

## బహుజన్ సమాజ్ పార్టీలో చేరిక



**చర్ల ,మహా:** మండల పరిధిలోని నాయకుల కాలనీ గ్రామానికి చెందిన 15 కుటుంబాల ప్రజలు శనివారం బహుజన్ సమాజ్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు కొండా కౌశిక్ ఆధ్వర్యంలో బీఎస్పీ లో చేరారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథి పార్టీ జిల్లా ఇంచార్జ్ తడికల శివకుమార్ పార్టీ కండువా కప్పి వారిని సాగరంగా పార్టీ లోకి ఆహ్వానించారు. బహుజన్ సమాజ్ పార్టీలోకి నాయకుల కాలనీ గ్రామస్తులు రావడం ఎంతో శుభ పరిణామం అని.. అంబేద్కర్ మిషనరీ లో భాగస్వామ్యం అవ్వడం అనేది ఈ గ్రామస్తుల చైతన్యానికి నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు కొండా చరణ్, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్, నియోజకవర్గ కార్యదర్శి చల్లగుండ్ల సతీష్ చౌదరి, పార్టీ మండల ఉపాధ్యక్షులు చెన్నం మోహన్, పార్టీ మండల కార్యదర్శి నక్క సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.




## తునికాకు మోడెం నరికించాలి

**చర్ల, మహా:** అటవీ ప్రాంతంలో తునికాకు సేకరణకు మోడెం విస్తృతంగా నరికించాలని.. 50 ఆకుల కట్టకు ఐదు రూపాయలు ధర నిర్ణయించాలని.. గత బోనస్ బకాయిలు చెల్లించాలని.. బీమా సౌకర్యం కల్పించాలని తదితర డిమాండ్లతో శనివారం చర్ల ఎఫ్ ఆర్ ఓ కి %బ్రూ×మీ% మాస్ లైన్ పార్టీ నాయకులు వినతిపత్రం సమర్పించారు.అనంతరం రాష్ట్ర నాయకులు కె. రంగారెడ్డి మాట్లాడుతూ తునికాకు సేకరణ ద్వారా సుమారు 13 లక్షల మందికి ఉపాధి లభిస్తుందని ఏజెన్సీ ప్రాంతంలో వ్యవసాయం తర్వాత ఆదివాసీలకు ఇతర పేదలకు రెండో ఆదాయంగా ఉంటుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చి తునికాకు సజావుగా నడిపించాలని మోడెం నరికించే పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.కార్యక్రమంలో జిల్లా నాయకులు కె. కల్పన, దాసరి సాయి,మునిగెల శివ ప్రశాంత్,సుజాత, మండల కార్యదర్శి పాలెం చుక్కయ్య, సరళ, లక్ష్మక్క కృష్ణ, నాగరాజు, రాజశేఖర్, రామ్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు



**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సస్పష్టం చేశారు. శనివారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ జరిగే నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహిం చారు.. సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరిం చాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబా టులో ఉండాలని సూచించారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు, మట్కాజూదం లాంటి అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు .జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను,డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి మరియు జిల్లాలోని సిఐలు,ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## యువకుడిపై కత్తితో దాడి చేసిన హిజ్రా

**ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 22, మహా :** ఖమ్మం రూరల్ మండలంలోని ఏదిలాపురం మున్సిపాలిటీ పరిధిలోగల పెదతండాలో ఓ యువకుడిపై హిజ్రా కత్తితో దాడికి పాల్పడిన ఘటన శుక్రవారం అర్ధరాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెదతండా పరిధిలో గల క్వాలిటీ చికెన్ దుకాణంలో గత రెండు నెలలు గా బాధవత్ మోహన్ కృష్ణ వర్కర్ గా పనిచేస్తునన్నాడు. గతంలో సొగని వీరబాబు(హిజ్రా) తో అక్రమ సంబంధం ఉంది. కొన్ని రోజులుగా తనను పట్టించుకోవడం లేదని శుక్రవారం రాత్రి మోహన్ పని చేస్తున్న చికెన్ షాప్ వద్దకు వచ్చి ఘర్షణ పడింది. ఈ ఘర్షణలో యువకుడికి, హిజ్రాకు మాటాకుమాటా పెరిగి ఘర్షణకు దారితీసింది. దీంతో ఆ హిజ్రా ఆవేశంతో యువకుడిని విచక్షణారహితంగా కత్తితో పొడవడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఈమేరకు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు కేసు నమోదు చేసి హిజ్రాలు రిమాండ్ కు తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు సీ ఐ ఎమ్.రాజు తెలిపారు

## 3 లక్షల హనుమాన్ చాలీసా మహాపారాయణం



**ఖమ్మం - మహా:** భక్తి మార్గంలో శరణాగతికి, ఆత్మసమర్పణకు హనుమాన్ చాలీసా ఒక పరిపూర్ణ మార్గదర్శిగా నిలుస్తుంది. హనుమంతుని మహిమను కీర్తిస్తూ పారాయణం చేయడం వల్ల భక్తులలో భయాలు తొలగిపోతాయని, ధైర్యం, విశ్వాసం పెరుగుతాయని శాస్త్రోక్తంగా చెబుతారు. ఇలాంటి పవిత్రమైన హనుమాన్ చాలీసా పారాయణానికి ఖమ్మం నగరం సాక్ష్యం కానుంది. శ్రీ స్తంభాద్రి ఆధ్యాత్మిక సమితి ఆధ్వర్యంలో, స్థానిక పెవిలియన్ గ్రౌండ్స్ వేదికగా 3 లక్షల హనుమాన్ చాలీసా పారాయణాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. ఈ మహా పారాయణంలో 3,000 మందికి పైగా భక్తులు పాల్గొననున్నారు. భక్తిశ్రద్ధలతో ఒకే స్వరంతో హనుమాన్ చాలీసా పారాయణం చేయడం ఖమ్మం నగరానికి ఒక అపూర్వ దృశ్యంగా మారనుంది.

## చెన్న నరసింహారావుకి పొన్నం వెంకటేశ్వర రావు శ్రద్ధాంజలి



**బోనకల్ ,ఫిబ్రవరి 22 ,మహా:** బోనకల్ మండలం రావినూతల గ్రామానికీ చెందిన ప్రముఖ వ్యాపారస్తులు చెన్న లక్ష్మీనరసింహారావు హైదరాబాద్లో ఏఐజి హాస్పటల్ లో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మరణించారు. ప్రజల సందర్శనార్థం స్వగ్రామం రావినూతలలోని వారి స్వగృహం నందు ఉంచిన నరసింహారావు పార్థీవ దేహాన్ని సిపిఎం సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు సందర్శించి వారికి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## నాగులవంచ - చింతకాని విద్యుత్ లైను ప్రారంభం



**చింతకాని, ఫిబ్రవరి 22 , మహా:** నాగులవంచ , చింతకాని మధ్య మూడు కిలోమీటర్ల దూరంలో 33 కిలోవోల్ట్ లింక్ లైను నిర్మాణం పూర్తయింది. ఈ లైను శనివారం ప్రారంభమైంది. ఈ లైను వల్ల నాగులవంచ, పందిళ్ళపల్లి, చింతకాని విద్యుత్ కేంద్రాలకు ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా అందించబడుతుంది. అంతేకాక, ఖమ్మం మరియు పెద్దగోపతి మధ్య విద్యుత్ లోడును మార్చుకోవచ్చు. మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలానికి మరింత మంచి విద్యుత్ సరఫరా అందించడానికి ఈ లైను తోడ్పడనుంది. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారి సురేందర్, ఇంజనీర్ రామారావు, అధికారి తిలక్, ఇంజనీర్ శ్రీధర్ సహా పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## మారుమూల గ్రామం డీజీపీ చేతుల మీదగా రివార్డ్



**చింతకాని, మహా:** ఖమ్మం జిల్లా చింతకాని మండలం చిన్నమండవ గ్రామంలో ఒక నిరుపేద కుటుంబంలో పుట్టి జిల్లా ను ఆల్ ఇండియా పోలీస్ మీట్ లో జిల్లా ఖ్యాతిని నిలబెట్టిన వ్యక్తి మోర్ల మాధవరావు ఇతను ఒక సామాన్య పేద కుటుంబ%శీ%లో మోర్ల కృష్ణ పద్మ దంపతులకు జన్మించిన మాధవరావు చిన్నప్పటినుంచి చదువులో ముందుండేవాడు, తండ్రి గ్రామంలోని చిన్నపాటి హెూటల్ నడిపిస్తూ జీవనం సాగిస్తూ ఉన్నారు.. కష్టపడి చదువుకొని సర్కారీ నౌకారి ఉద్యోగం సాధించి తల్లిదండ్రులకు మరియు గ్రామానికి పేరు తీసుకురాటమే కాకుండా మారుమూలలోనున్న గ్రామాన్ని వరల్డ్ స్థాయిలో పరిచయం చేయడం జరిగింది... ఝూర?ండ్ రాష్ట్రంలో నిర్వహించిన ఆల్ ఇండియాలో డ్యూటీ లో కంప్యూటర్ ఎవర్నెస్ విభాగంలో అర్హత సాధించినందుకు రాష్ట్ర డీజీపీ జితేందర్ మరియు రాష్ట్ర పోలీస్ డ్యూటీ మెట్ ఆఫీసర్ శిఖగోయల్ చేతుల మీదగా రివార్డును అందుకున్న మాధవరావు కి జిల్లా ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు...

## మత్స్య సహకార సభ్యులు వశ్య మృతి



**కారేపల్లి, మహా :** దుబ్బతండా గిరిజన మత్స్యశాఖ సహకార సభ్యులు మేకల తండాకు చెందిన భూక్యా వశ్య(63) శనివారం మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న వశ్య పరిస్థితి విషమించి మృతి చెందాడు. గిరిజన మత్స్యసహకార సంఘం ఏర్పాటులో కీలక భూమిక పోషించిన వశ్యా 2011లో సహకార సంఘాన్ని ఏర్పాటు చేసి ఆ సంఘం ఆధ్వర్యంలో చెరువులలో చేపల పెంపకంను నిర్వహించి ఎందరికో ఆదాయవనరులు కల్పించారు. వశ్యా మృతికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు నివాళ్లు ఆర్పించారు.



# నర్సింహులగూడెం ఎత్తిపోతల పథకానికి మహర్దశ

### మంత్రి పొంగులేటి చొరవతో తీరనున్న రైతుల కష్టాలు

**కూసుమంచి, ఫిబ్రవరి 22, మహా:** కూసుమంచి మండలంలోని నరసింహుల గూడెం ఎత్తిపోతల పథకం ఫేస్ 2 లో పంటను సాగు చేస్తున్న రైతుల కష్టాలు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో తీరనున్నాయి. మండలంలోని కిష్టాపురం, తురకగూడెం,కూసుమంచి గ్రామాల్లో పలు రకాల పంటలను సాగు చేస్తున్న రైతులు సాగు నీరు లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో యువజన కాంగ్రెస్ నాయకులు చెన్ను వెంకటరమణ ద్వారా మంత్రి పొంగులేటి శ్రీని వాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా స్పందించిన ఆయన నీటి పారుదల శాఖ అధికారులతో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. తక్షణమే నీటి పారుదల శాఖ ఇంచార్జ్ డిఈ బాణాల రమేష్ రెడ్డితో మాట్లాడి త్వరితగతిన రైతులకు నీరు అందించేలా కృషి చేయాలని సూచించారు.దీనిలో భాగంగా మంగళవారం సాయంత్రం లోగా విద్యుత్ సమస్యను పరిష్కరించి సాగు నీరు అందించాలని అధికారులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు భారీ వెంకటేశ్వర్లు,నెల్లూరి శ్రీనివాస్, ఆడేపు గురప్ప,భారీ వీరాస్వామి, ఆడేపు ఉపేందర్, భారీ శేఖర్,ఆడేపు వినోద్,భారీ సాయి కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

**ముదిగొండ ఫిబ్రవరి 22 మహా :** మండలపరిధిలో పెద్దమండవ, గంధసిరి గ్రామాలను తాహశీల్దార్ సునీతఎలిజిబెత్ శనివారం సందర్శించారు. ఈసందర్భంగా మున్నేరుల నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ల పై దాడులు నిర్వహించారు.

## మహాశివరాత్రి జాతర ఏర్పాట్లు పరిశీలన



**ముదిగొండ ఫిబ్రవరి 22 మహా :** మండలపరిధిలో వల్లాపురం మల్లిఖార్జున స్వామి దేవాలయం దేవాలయాన్ని క్షేత్రస్థాయిలో తహశీల్దార్ కె సునీతఎల్జిబెత్ శనివారం సందర్శించారు. ఈసందర్భంగా ఈనెల 26 నుండి జరిగే మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆలయ పూజారి మాధవశర్మతో ఆమె మాట్లాడి జాతర వివరాలను గురించి అడిగి తెలుసుకున్నారు.మూడు రోజులపాటు మహాశివరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరపాలన్నారు.ఆమె వెంట ఆర్ఐ పి ప్రసన్నకుమార్,ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.




## తల సేమియా పిల్లల కొరకు రక్తదాన శిబిరం

**కారేపల్లి, మహా:** సంకల్ప వాలంటరీ ట్రస్టు వారి ఆధ్వర్యంలో నేడు కారేపల్లి మండల కేంద్రంలోని జడ్పీ ఎస్ఎస్ హై స్కూల్లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు సంకల్ప వాలంటరీ ట్రస్ట్ వారు తెలిపారు తలసేమియ పిల్లలకు రక్తదానం ఇచ్చేవారు ఎవరైనా ఉంటే రేపు ఉదయం 10 గంటలకు స్కూల్ వద్దకు వచ్చి రక్తదాన కార్యక్రమంలో పాల్గొనాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో జోగి రెడ్డి, రెంటాల వినోదు, గంగరబోయిన మురళి, జడల కళ్యాణ్, భూక్య అనిల్ కుమార్,(స్మైల్ ఇంటర్నెట్ అధినేత)